
# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 85 | పేజీలు: 4 | వెల: రూ.4/- | ఆదివారం 23 నవంబర్ 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## ఎంబీఏ ఫలితాలు విడుదల




హైదరాబాద్, నవంబర్ 22 (నమస్తే ఉదయం): ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంబీఏ కోర్సుల పరీక్షల ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంబీఏ (టెక్నాలజీ మేనేజ్‌మెంట్), ఎంబీఏ (ఈవినింగ్) సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్‌లాగ్ పరీక్షల ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ లో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

## కవులు, కళాకారుల స్ఫూర్తితోనే

# తెలంగాణ కల సాకారం

### అందెశ్రీ సంతాప సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




**హైదరాబాద్, నవంబర్ 22 (నమస్తే ఉదయం)**

తెలంగాణ మలిదశ ఉద్యమంలో కవులు, కళాకారులు కీలక పాత్ర పోషించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. వారే ముందుండి ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకుని వెళ్లారని అన్నారు. వారు లేకుంటే తెలంగాణ లేదని అన్నారు.
హైదరాబాద్ రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన అందెశ్రీ సంతాప సభలో సీఎం ప్రసంగించారు. ఉద్యమానికి కవులు, కళాకారులు ఇచ్చిన ఊపుతోనే తెలంగాణ సాకారమైందని, ఇది ఎవరూ కాదనలేని నిజమన్నారు. అంతేగాకాకుండా వారే తెలంగాణ ఉద్యమాన్ని భుజాన వేసుకుని మోసారని అన్నారు.. ఎన్నడూ బడికి వెళ్లని అందెశ్రీ అద్భుతమైన జయజయహే తెలంగాణ పాట రాశారు. బడికి వెళ్ళని అందె శ్రీ రాసిన జయ జయ హే తెలంగాణ గీతం రాసిన చరిత్ర తెలంగాణకు ఉంది అని రేవంత్ తెలిపారు. బాధతో.. ఉద్వేగంతో చెప్తున్నా..
తెలంగాణ రాష్ట్ర ప్రజలు జయ జయ హే తెలంగాణ పాటకు గౌరవం దక్కాలని కోరుకున్నారు. ఉద్యమంలో ప్రతి నాలుక మీద, ప్రతి వేదిక మీద జయ జయ జయహే తెలంగాణ పాట నిలిచించింది.. తెలంగాణ గీతం స్ఫూర్తి నింపిన కవులు, రచయితలను కించపరిచే విధంగా గత పాలకుల చర్యలు ఉన్నాయని సీఎం రేవంత్ అన్నారు.అందెశ్రీ పాట లేకుండా తెలంగాణ ఉద్యమంలో ఒక్క సభ కూడా జరగలేదని గుర్తు చేశారు. ఊరూరా పాటలతో అందెశ్రీ ఉద్యమానికి ఊపిరిలూదారని అన్నారు. కానీ, తెలంగాణ సాకారమైన తర్వాత ఆ పాట మూగబోయింది. ఆయనను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. పాలకుల దృష్టిలో పదేళ్లు మూగబోయి ఉండొచ్చు కానీ.. తెలంగాణ ప్రజల గుండెల్లో నిత్యం గానమై నిలిచిందన్నారు. . తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన వారిని కనుమరుగు చేసే ప్రయత్నం ఆనాడు జరిగిందన్నారు. కవి రాసే పెన్నుల మీద మన్ను కప్పితే.. అవి గన్నులై మొలకెత్తుతాయ్.. మీ గడీలను కుప్పకూలుస్తాయ్ అన్న నినాదాన్ని అందెశ్రీ నిజం చేశారని సిఎం రేవంత్ అన్నారు. ప్రజలు కోరుకున్న జయ జయహే తెలంగాణను.. రాష్ట్ర గీతంగా ప్రకటించడమే కాకుండా.. ప్రతి బడిలో పాడాలి, పాఠ్య పుస్తకాల్లో రాయాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. తెలంగాణ ప్రజలు ఎంత అమాయకంగా కనిపిస్తారో.. అంత చైతన్యవంతులని తెలంగాణ ఉద్యమమే రుజువు చేసిందన్నారు.ఈ గడ్డ మీద ప్రజలు అహంకారాన్ని, అధిపత్యాన్ని సహించలేరని, అందుకు నడుస్తున్న చరిత్రే సాక్షాత్కారమని అన్నారు. ఎన్ని వజ్రాలు ఉన్నా.. కోహినూరు వజ్రం ప్రత్యేకం. అలాగే ఎందరు కవులు ఉన్నా.. డా.అందెశ్రీ ప్రత్యేకంఅని సీఎం అన్నారు. తెలంగాణ ప్రాంతం ఎంత ప్రేమ చూపిస్తుందో.. అంతే పోరాటాన్ని కూడా చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజలు, కవులు, కళాకారులూ ఎన్నో పోరాటాలు చేశారు.. గతంలో నిజాం సర్కార్ వాళ్ళను సైతం ఎదురొడ్డి పోరాడిన చరిత్ర తెలంగాణకు ఉందని సీఎం చెప్పారు. గద్దర్, గోరేటి వెంకన్న ..మిగతా 2లో

## స్థానిక ఎన్నికల వేళ
# డిసిసి అధ్యక్షుల నియామకాలు

### ఎమ్మెల్యేలకు పలుచోట్ల పార్టీ అధ్యక్ష బాధ్యతలు



**హైదరాబాద్, నవంబర్ 22 (నమస్తే ఉదయం)**

తెలంగాణలో స్థానిక ఎన్నికలకు సిద్ధమవుతున్న వేళ కాంగ్రెస్ పార్టీ పావులు కదుపుతోంది. ఖాళీగా ఉన్న డిసిసి పదవులను భర్తీ చేసింది.
క్షేత్రసత్యాయిలో ప్రజలను సమీకరించేందుకు ఎమ్మెల్యేలకు పలుచోట్ల బాధ్యతలు అప్పగించింది. ఈ క్రమంలో తెలంగాణ డీసీసీలకు కొత్త అధ్యక్షులను ఏఐసీసీ ప్రకటించింది. 30 జిల్లాలకు డీసీసీ అధ్యక్షులను నియమించి వారి పేర్లను విడుదల చేసింది. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పరిధిలోని జిల్లాల కాంగ్రెస్ కమిటీలకు నూతన అధ్యక్షులను నియమిస్తూ వారి పేర్లు వెల్లడించింది. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడి ఆమోదం మేరకు ఈ నియామకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని తెలిపారు. ఇందులో ఆదిలాబాద్ – డాక్టర్ నరేష్ జాదవ్,ఆసిఫాబాద్–ఆత్రం సుగుణ, భద్రాద్రి కొత్తగూడెం –దేవి ప్రసన్న, భువనగిరి – బీర్ల ఐలయ్య, గద్వాల – రాజీవ్ రెడ్డి, హన్మకొండ – ఇనిగాల వెంకట్రామి రెడ్డి, హైదరాబాద్ – సయ్యద్ ఖలీద్ సహిపుల్ల జగిత్యాల – నందయ్య, జనగాం – ధన్వంతి, జయశంకర్ – భూపాల పల్లి కరుణాకర్,కామారెడ్డి – మల్లికార్జున ఆలెలను నయిమించారు. ఇందులో కొందరు కార్పోరేషన్ ఛైర్మన్లు కూడా ఉన్నట్లు తెలుస్తోంది.

# ఆరాంఘర్, శివరాంపల్లి ప్రాంతాలలో ఫుట్ పాత్ ఆక్రమణల తొలగింపు



ఆరాంఘర్ చౌరస్తాలో ఫుట్ పాత్ ఆక్రమణల తొలగింపు

బుద్వేల్, నవంబరు 22 (నమస్తే ఉదయం): అరాంఘర్ గ్రామీణ బస్ స్టాప్ లో ఫుట్ పాత్ ఆక్రమణలను శనివారం రాజేంద్రనగర్ టౌన్ ప్లానింగ్ అధికారులు నేలమట్టం చేశారు. అక్కడి నుంచి శివరాంపల్లి చౌరస్తాలో ఉన్న ఫుట్ పాత్ ఆక్రమణలను కూడా తొలగించారు. ఫుట్ పాత్ ఆక్రమణల వల్ల ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయని, ప్రయాణికులు నిలబడటానికి కూడా ఇబ్బందిగా మారిందని గ్రహించిన ఆర్టీసీ అధికారులు. ట్రాఫిక్ పోలీసులు ఫిర్యాదు చేయడంతో టౌన్ ప్లానింగ్ అధికారులు వాటిని నేల మట్టం చేశారు. అడ్డుకోవడానికి ఫుట్ పాత్ వ్యా పారస్తులు ప్రయత్నించగా రాజేంద్రనగర్, మైలార్ దేవుపల్లి, అత్తాపూర్ ఇన్స్ పెక్టర్ లు క్యాస్ట్రో రెడ్డి, నరేందర్, నాగేశ్వర్ రావుల నేతృత్వంలో పోలీసులు వారిని చెదరగొట్టారు. రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బి. సురేందర్ రెడ్డి ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీధర్ ఈ కూల్చివేత బిలను చేపట్టారు.

**ఎలాంటి సమాచారం లేకుండ కూల్చివేతలా : వి జైపాల్ రెడ్డి ఏఐటీయుసీ, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి**

ఆరాంఘర్ చౌరస్తాలో గ్రామీణ బస్ స్టాప్ ప్రాంతంలో చిన్న చిన్న డబ్బాలు పెట్టుకుని చిరువ్యా పారాలు చేసుకునే వారికి ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండ రాజేంద్రనగర్ టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేయడు బాధాకరమని ఏఐటీయుసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనం పల్లి జైపాల్ రెడ్డి అన్నారు. డబ్బాలలో రిఫ్రిజరేటర్లు ఉన్నాయని, అందరికి కరెంటు మీటర్లు ఉన్నాయని, అవన్ని పాడై చిరువ్యాపారులు తీవ్రంగా నష్టపోయారన్నారు. విద్యుత్ శాఖ అధికారులు రోడ్డు పైన పెట్టుకునే డబ్బాలకు ఎలా విద్యుత్ కనెక్షన్లు ఇచ్చారని ఆయన ప్రశ్నిం చారు. ఆరాంఘర్ చౌరస్తా నుంచి దుర్గానగర్ వరకు, సర్కిల్ పరిధిలోని ఇతర ప్రాంతాలలో రోడ్డు పక్కన దుకాణాలను ఏర్పాటు చేసుకుని ట్రాఫిక్ కు ఇబ్బందులు కలిగిస్తున్న వారిని ఏమనకుండ ఎలాంటి ఇబ్బంది లేని ఆరాంఘర్ చౌరస్తా ప్రాంతంలో ఫుట్పాత్ వ్యాపారస్థులను తొలగిం చడమేమిటని ప్రశ్నించారు.

**ట్రాఫిక్ పోలీసులనుంచి వచ్చిన విజ్ఞప్తి మేరకే ఫుట్ పాత్ ఆక్రమణలను తొలగించాం : టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీధర్**

ఆరాంఘర్ రూరల్ బస్ స్టాప్ లో ప్రతి రోజు వందల సంఖ్యలో బస్సులు రాకపోకలు సాగిస్తుం టాయని, బస్ స్టాప్ స్థలంలో దుకాణాలను ఏర్పాటు చేయడం వల్ల ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయని రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు తమకు పిర్యాదు చేశారని రాజేంద్రనగర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీదర్ తెలిపారు. అందుకే కూల్చివేయడు జలిగిందన్నారు.

# అభివృద్ధి పనులు నాణ్యతగా చేపట్టాలి

### కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి



రాజేంద్రనగర్, నవంబర్ 22 (నమస్తే ఉదయం) అభివృద్ధి పనులు నాణ్యతగా వేగంగా పూర్తి చేయాలని రాజేంద్ర నగర్ నియోజక వర్గ బిజెపి ఇన్చార్జ్, కార్పొరేటర్ తో కల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని హౌసింగ్ బోర్డు లక్ష్మీగూడ మల్లన్న దేవాలయం,పరిసర ప్రాంతాల్లో అభివృద్ధి పనులలో భాగంగా నూతనంగా నిర్మించిన సి సిసిరోడ్డు పనులను అదే విధంగా టీఎన్జీవో కాలనీ 60 ఫీట్ రోడ్డు నూతన సీసీ రోడ్డు పనులను రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ శ్రీ తోకల శ్రీనివాస్ రెడ్డి , జిహెచ్ఎంసి అధికారులు , పార్టీ నాయకులు, బస్తీ వాసులతో కలిసి పనులను పర్యవేక్షించారు. అదే విధంగా మల్లన్న దేవాలయన్నీ దేవాలయ కమిటీ సభ్యులతో సందర్శించి సభ్యులతో కలిసి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని అనేక ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులలో ఎక్కడ నాణ్యత లోపాలు లేకుండా పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో నిర్ణీత సమయంలో పనులను త్వరితగతిన పూర్తి చేసి డివిజన్ ప్రజలకు అందుబాటులోని తీసుకొని రావాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు. సుదీర్ఘకాలంగా ఉన్న సమస్యను పరిష్కరించిన కార్పొరేటర్ గారికి కాలనీ వాసులు సన్మానించి ధన్యవాదాలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేయడం జరిగింది. డివిజన్ పరిధిలో ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకొని వస్తే అధికారులతో మాట్లాడి ప్రజా సమస్యల శాశ్వత పరిష్కారానికి ఎల్లపుడు సిద్ధంగా ఉంటానన్ని బస్తీ వాసులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పాండు యాదవ్, డివిజన్ మాజీ అధ్యక్షుడు అడికే జనార్ధన్, అడికే మారయ్య, ప్రవీణ్ కుమార్ అడికే మల్లేష్, బుచ్చి రెడ్డి, టి.చిన్న, శ్రీకాంత్ రెడ్డి, రమేష్ రెడ్డి, అశోక్ , ఎం రాజ్ కుమార్, కృష్ణ, అడికే శివ కిట్టు ప్రభాకర్ పద్మనందు, ఏ శివ, భార్గవ్, పంతులు, శ్రీనివాస్, సందీప్ అనిల్, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## రాజా బహదూర్ వెంకట రామారెడ్డి
# గొప్ప సంఘ సంస్కర్త: ఎమ్మెల్యే జిఎంఆర్



విలియం కొండ లోని రాజ బహదూర్ వెంకట్రాంరెడ్డి పాఠశాలలో అదనపు గదుల నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్, ఆర్ బి వి ఆర్ ఆర్ ట్రస్ట్ సభ్యులు



ఆర్ బి వి ఆర్ ఆర్ విక్రమ్ వద్ద ఎమ్మెల్యే జిఎంఆర్, మాజీ మంత్రి, ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి, మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి

కొత్తకోట, నవంబర్ 22 (నమస్తే ఉదయం)విద్యా వ్యాప్తి కోసం విశేషంగా కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త రాజా బహదూర్ వెంకట రామారెడ్డి అని దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ కొనియాడారు. శనివారం కొత్తకోట మండలం విలియం కొండ గ్రామం వద్ద రాజా బహదూర్ వెంకట్రామిరెడ్డి ఆర్ బి వి ఆర్ ఆర్ స్కూల్ అదనపు గదుల భవన నిర్మాణం కోసం, డార్మెటరీ హాల్, డైనింగ్ హాల్ నిర్మాణం కోసం నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డి , మాజీ ఎమ్మెల్యే రావుల రవీందర్ నాథ్ రెడ్డి , బసిరెడ్డి , ఆర్ బి వి ఆర్ ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ సభ్యులు తదితరులతో దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్య వ్యాప్తి కోసం విశేషంగా కృషి చేస్తూ, విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యాబోధనలను అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారని, విద్యార్థుల్లోని స్కిల్స్ ను గుర్తించి, వారికి శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించేందుకు ఏటీసీలకు శ్రీకారం చుట్టారని అన్నారు. రాజా బహదూర్ వెంకట్ రామ్ రెడ్డి పాఠశాల విస్తరణ చేసుకోవడానికి, మౌలిక వసతుల ఏర్పాటుకు, ప్రభుత్వపరంగా ఎలాంటి సహకారమైన అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

# మున్సిపల్ అధికారులు నోటీసులు ఇవ్వకుండా తొలగించడం దారుణం

### రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి



రాజేంద్రనగర్, నవంబర్ 22(నమస్తే ఉదయం) రాజేంద్రనగర్ మున్సిపల్ సర్కిల్ పరిధిలో శనివారం అరంఘర్ చౌరస్తాలో రోడ్డు ప్రక్కన ఉన్న డబ్బాలను తొలగిస్తున్నారనీ విషయం విషయం తెలిసిన వెంటనే రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి అక్కడికి వెళ్లి బాధితులతో మాట్లాడడం జరిగింది.మున్సిపల్ అధికారులు రోడ్డు ప్రక్కన డబ్బాలను తొలగించాలంటే బాధితులకు 15 రోజుల ముందు నోటీసులు ఇవ్వాలి.ఎలాంటి నోటీసులు బాధితులకు ఇవ్వకుండా రోడ్డు ప్రక్కన డబ్బాలు వేసుకొని జీవనోపాధి సాగిస్తున్న కుటుంబాలని రోడ్డుపాలు చేయడం మరి దారుణం. డబ్బాలు వేసేటప్పుడే మున్సిపల్ అధికారులకు కళ్ళు కనిపియ్యకుండ పోయినాయా డబ్బాలు నిర్మిస్తున్నప్పుడే ఇక్కడ వెయ్యవద్దని అడ్డుపడాలి లక్షల రూపాయలు ఖర్చుపెట్టి జీవనోపాధి కోసం డబ్బాలు వేసుకుంటే మున్సిపల్ అధికారులు పోలీసులు డబ్బాలలో ఉన్న సామాన్లను మరియు ఇతర వస్తువులను తీసుకునే అవకాశం కూడా ఇవ్వకుండా పోలీసులు మున్సిపల్ అధికారులు జెసిపితో పూర్తిగా నేలమట్టం చేయడం జరిగింది. కరెంటు డిపార్ట్మెంట్ వాళ్ళు మీటర్లు ఇచ్చేటప్పుడు వారికి కండ్లు కనిపియ్యకుండా పోయినావా రోడ్డుమీద మీటర్లు ఎట్లా ఇవ్వాలని ఆలోచన ముందు ఉండాలి కదా, రిజిస్ట్రేషన్ డాక్యుమెంటు ఉంటే మీటర్ కి అప్లై చేస్తే ఏదో ఏదో లింకు పెడతారు కరెంటు డిపార్ట్మెంట్ వాళ్లు అలాంటప్పుడు రోడ్డుమీద మీటర్లను ఇవ్వకుండా ఉంటే డబ్బాలు వేసుకోకుండా ఉంటారు బాధితులు. కరెంటు మీటర్ కోసం అప్లై చేస్తే వీళ్లకు ఏమైనా రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ కాగితాలు ఉన్నాయా అని కూడా చూడకుండా మీటర్లు ఇవ్వడం మరి దారుణం అంటే డబ్బులకు కక్కుర్తి పడి మీటర్లు ఇచ్చారని అర్థమవుతుంది. మీటర్లు ఇచ్చిన అధికారులపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి. జీవనోపాధి కోల్పోయిన కుటుంబాలకు మున్సిపల్ అధికారులు వారికి నష్టపరిహారం చెల్లించి ఏదో ఒక దగ్గర జీవనోపాధి చూపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం కృషి చేస్తాం: ఎమ్మెల్యే జిఎంఆర్

కొత్తకోట, నవంబర్ 22 (నమస్తే ఉదయం) విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించడానికి కృషి చేస్తానని దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జిఎంఆర్ అన్నారు. శనివారం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని బాయ్స్, గర్ల్స్ హై స్కూల్ విద్యార్థులకు స్నేహ ఫౌండేషన్ సహకారంతో స్కూల్ షూస్ దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ... గత ప్రభుత్వం విద్య శాఖను పూర్తిగా భ్రష్టు పట్టించిందన్నారు, ప్రజా ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యా శాఖను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేస్తున్నామన్నారు. ముఖ్యంగా దేవరకద్ర నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలను పట్టించుకోలేదని, గతంలో సిఎస్ఆర్ నిధులను నాయకులు తమ స్వప్రయోజనాలకు వాడుకున్నారని, వారికి భిన్నంగా తాను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి నేటి వరకు కొత్తకోట ప్రభుత్వ పాఠశాలను నాలుగుసార్లు పరిశీలించి, వారి అవసరాలను గుర్తించి నియోజకవర్గ వ్యాప్తంగా పదవ తరగతి విద్యార్థులకు తన సొంత నిధులతో స్టడీ మెటీరియల్ అందజేశామని, బాలికల పాఠశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నామని, త్వరలో భవన నిర్మాణం పూర్తవుతుందని తెలిపారు.విద్యార్థులు కాలికి చెప్పులు లేకుండా ఉండడానికి గమనించి, నియోజకవర్గంలోని పలు కార్పొరేట్ కంపెనీలతో మాట్లాడి, సిఎస్ఆర్ నిధులతో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు షూస్ పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని అన్నారు, త్వరలో టై, బెల్టులు పంపిణీ చేస్తామని అన్నారు.



## మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట

### బాలాజీ నగర్ డివిజన్‌లో రూ.20 లక్షలతో నూతన డ్రైనేజీ పనులు

### నాణ్యత విషయంలో రాజీపడొద్దు

### కాంట్రాక్టర్లకు సూచించిన కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి

కూకట్ పల్లి, నవంబర్ 22 (నమస్తే ఉదయం) ప్రజాపాలన ప్రభుత్వంలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తుందని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలో గల బాలాజీనగర్ డివిజన్‌లోని బాలాజీ ఎన్‌క్లేవ్‌లో దీర్ఘకాలికంగా ఉన్న డ్రైనేజీ సమస్య పరిష్కారానికి అడుగు పడింది. కాలనీలో నూతన డ్రైనేజీ లైన్ నిర్మాణ పనులకు శనివారం డివిజన్ కార్పొరేటర్ పి.శిరీష, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బాబురావు తో కలిసి శంకుస్థాపన చేశారు. రూ.20 లక్షల అంచనా వ్యయంతో సుమారు 280 మీటర్ల మేర ఈ పైపులైను పనులను చేపట్టనున్నారు. ఈ సందర్భంగా వారు పూజా కార్యక్రమాలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి పనులను లాంఛనంగా ప్రారంభించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా త్వరితగతిలో పనులను పూర్తి చేయాలి ఈ సందర్భంగా శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, ఎక్కడా రాజీపడకూడదని అధికారులకు, గుత్తేదారులకు సూచించారు. ప్రజాధనం వృధా కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పనుల కారణంగా స్థానికులకు ఇబ్బంది కలగకుండా, నిర్ణీత గడువులోగా పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని ఆదేశించారు.

**దశలవారీగా సమస్యల పరిష్కారం**

డివిజన్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, నిధులు మంజూరు చేయించి దశలవారీగా పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఇన్నాళ్లుగా డ్రైనేజీ సమస్యతో ఇబ్బంది పడుతున్నామని, ఇప్పుడు కొత్త లైన్ వేస్తుండటంతో ఊరట లభిస్తుందని బాలాజీ ఎన్‌క్లేవ్ వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ వైష్ణవి, వాటర్ వర్క్స్ సిబ్బంది, బాలాజీ ఎన్‌క్లేవ్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## భక్తి శ్రద్ధలతో శనేశ్వర స్వామికి తిలతైలా అభిషేక పూజలు

బిజినేపల్లి, నవంబర్22 (నమస్తే ఉదయం) శ్రీ విశ్వవసు సంవత్సరం మార్గశిర మాసం శుక్ల పక్షం విదియ శనివారం బీజినేపల్లి మండలం పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల శనేశ్వర స్వామికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులచే తిలతైలా అభిషేకలు భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగాయి. శ్రీసార్థసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి శనివారం నాడు ప్రత్యేకంగా తిలతైల అభిషేకాల పూజలు నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ... ఈ మాసంలోభక్తి పూర్వకంగా స్వామివారిని కొలవడం ఎంతో విశేష ఫలితం అన్నారు.భక్తులు ప్రతి మాసంలో శనివారం నాడు అష్టమి, నవమి, త్రయోదశి, చతుర్దశి, అమావాస్య తిథులు ఉన్న రోజు శనేశ్వర స్వామిని పూజించిన విశేష ఫలితం ఉంటుందన్నారు.ఈ ఆలయంలో గోన బుద్ధారెడ్డి కాలంనాటి బ్రహ్మసూత్రం గల పరమశివునికి ఈరోజు భక్తులచే రుద్రాభిషేక పూజలు,అర్చనలు, దీపారాధన నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక అర్చనపూజలు భక్తులచే నిర్వహించారు. మహాగణపతి స్వామి వారికి ప్రత్యేకంగా విశేష ద్రవ్య అభిషేక పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు. ఈకార్యక్రమం లో ఆలయ ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు,కమిటీ సభ్యులు రాజేష్, ప్రభాకరచారి, పుల్లయ్య, అడ్వకేట్ వీర శేఖర్ చారి,శ్రీకాంత్ రెడ్డి, ఆలయ అర్చకులు గవ్వమఠం శాంతి కుమార్, ఉమమహేశ్వర్, సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## కవులు, కళాకారుల స్ఫూర్తితోనే తెలంగాణ కల సాకారం

మొదటి పేజీ తరువాయి...

వంటి ఉద్యమకారులు తెలంగాణ మలి దశ ఉద్యమాన్ని రూపకల్పన చేశారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష కోసం జయ జయ హే తెలంగాణ పాటను ప్రభుత్వం గుర్తించింది. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన రావాలని అందె శ్రీ, గద్దర్ అన్న లాంటి వాళ్ళ స్ఫూర్తి తోనే ఏర్పడింది. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే వారి కుటుంబాలకు అండగా నిలవాలని నిర్ణయం తీసుకున్నాం. వారి కుటుంబాలకు ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వాలని నిర్ణయించుకున్నాం. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన అనంతరం 9 మంది ఉద్యమ కారులను గుర్తించడం జరిగింది. అంతేకాకుండా రాబోయే రోజుల్లో ఫ్యూచర్ సిటీలో వారి కుటుంబానికి ఇళ్లను నిర్మించి అండగా నిలుస్తాం. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో పోరాటాలు చేసిన చరిత్ర తెలంగాణ ఉద్యమ కారులది. దేశంలో ఎస్సి వర్గీకరణ అమలు చేసిన చరిత్ర తెలంగాణ రాష్ట్రానిది. వర్గీకరణ అనేది ప్రభుత్వంలో భాగస్వామ్యం అయ్యేలా ఉండాలి.. అలాగే సమాజాన్ని ముందుకు నడిపించాలానే ఉద్దేశంతో నిర్ణయం తీసుకున్నాం. రాష్ట్రమంత్రి వర్గంలో దళితులకు పెద్ద పీట వేయడం అనేది సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఆకాంక్షల మేరకే నిర్ణయాలు తీసుకున్నాం.' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.సమాజంలో ఎన్ని వజ్రాలు ఉన్నా కోహినూర్ వజ్రనిదే అసలైన గొప్పతనం.. అలాగే కళాకారులు ఎంతమంది ఉన్నా అందె శ్రీ అన్న.. కోహినూర్ వజ్రంలా నిలుస్తాడు అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, ఆచార్య కోదండరాం, మాజీ ఎంపీ వి.హనుమంతరావు పలువురు కవులు, గాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందెశ్రీ చిత్రపటం వద్ద అందరూ నివాళి అర్పించారు. జయజయహేతో సభ మార్మోగింది. అందెశ్రీ అమర్ రహే అన్న నినాదాలు మిన్నంటాయి.



## రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలి

### బిజెపి మైలార్దేవ్పల్లి డివిజన్ అధ్యక్షులు సురెడ్డి వినయ్ కుమార్ రెడ్డి

రాజేంద్రనగర్, నవంబర్ 22 (నమస్తే ఉదయం) అరంఘర్ నుంచి ఎల్.బీ.నగర్ వరకు రహదారి పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని బిజెపి మైలార్దేవ్పల్లి డివిజన్ అధ్యక్షులు సూరెడ్డి వినయ్ కుమార్ రెడ్డి అధికారులను కోరారు. ఈ మార్గం గత 13 రోజులుగా ప్రయాణికులకు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. అరంఘర్ రైల్వే బ్రిడ్జ్ కింద జరుగుతున్న సి సి రోడ్ పనుల కారణంగా ఈ సమస్యలు ఎదురవుతున్నాయి. 100 అడుగులకు కూడా తగ్గిన ఈ రోడ్ విస్తీర్ణం పనులు అనుకున్నదానికంటే ఎక్కువ సమయం తీసుకోవడంతో స్థానికుల్లో అసహనం పెరుగుతోంది.అధికారులు నవంబర్ 09న పని ప్రారంభించిన రోజు నుంచి సుమారు 13 రోజులు పడుతుందని ప్రకటించినప్పటికీ, పురోగతి ఊహించినంత వేగంగా లేదు. దీనివల్ల భారీ ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ట్రాఫిక్ సలహాలు, డైవర్షన్లు జారీ చేసినప్పటికీ, ప్రయాణికుల సమస్యలు మాత్రం కొనసాగుతూనే ఉన్నాయి. ఈ రూట్‌లో ప్రయాణించాలనుకునేవారు ముందుగానే ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించారు.

## వినియోగదారులకు జలమండలి విజ్ఞప్తి

ఖైరతాబాద్, నవంబర్ 22(నమస్తే ఉదయం) కొందరు అజ్ఞాత వ్యక్తులు గుర్తు తెలియని మొబైల్ నెంబర్లనుంచి.. జలమండలి నల్లాబిల్లు చెల్లించకుంటే కనెక్షన్ తొలగిస్తామని, తప్పుడు సమాచారాన్ని వినియోగదారులకు లఘు సందేశం (ఎస్ఎంఎస్) ద్వారా చేరవేస్తున్నారని జలమండలి దృష్టికి వచ్చింది. అలాంటి మెసేజ్‌లకు స్పందించకూడదని జలమండలి విజ్ఞప్తి చేస్తోంది. వివిధ మొబైల్ నెంబర్ల నుంచి గతనెల బిల్లు చెల్లించకపోతే మీ నల్లా కనెక్షన్‌లు తొలగిస్తామని మెసేజ్ పంపిస్తున్నారు. అలాగే మరిన్ని వివరాలకోసం మరో మొబైల్ నెంబర్ ను సంప్రదించమని పేర్కొంటున్నారు. ఆ నెంబర్‌ను సంప్రదించగానే ప్రాసెసింగ్ కోసమని %ఞూాఖ% ఫైల్‌ను వాట్సాప్‌ద్వారా పంపిస్తారు.అయితే ఈ విషయంపై ఇలాంటి మెసేజ్‌లు/ %ఞూాఖ% యాప్ కానీ జలమండలి పంపించినవి కావని, హైదరాబాద్ ప్రజలు ఇటువంటి సందేశాలకు స్పందించకుండా, పై నెంబర్‌లను సంప్రదించకుండా, వాట్సాప్‌కు వచ్చిన %ఞూాఖ% ఫైల్‌లను డౌన్‌లోడ్ చేయకుండా/ఇన్‌స్టాల్ చేయకుండా అప్రమత్తంగా ఉండాలని జలమండలి వినియోగదారులకు విజ్ఞప్తి చేస్తోంది. జలమండలి నుంచి అన్ని అధికారిక సమాచారాలు కేవలం అధికారిక మార్గాల (అన్నీ పేపర్లు, వివిధ టీవీ చానెల్‌లు) ద్వారా జారీ చేస్తుంది. ఈ విషయమైనా.. ఏవైనా సమస్యలు లేదా సేవా సంబంధిత సందేహాలు ఉంటే జలమండలి కస్టమర్ కేర్ 155313కి సంప్రదించాలని కోరుతుంది.



ఆల్వాల్ లో సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి

## ప్రజలకు అనువుగా రోడ్లను తీర్చిదిద్దుతా:

### కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( ఆల్వాల్ సర్కిల్ ) నవంబర్ 22 ( నమస్తే ఉదయం ):- అల్వాల్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో రోడ్లను ప్రజలకు అనుముగా తీర్చిదిద్దామని స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాణ్యతతో కూడిన పనులను చేపట్టి పనులను వేగవంతం గా పూర్తి చేయాలని అధికారులకు ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జార్జ్ కృష్ణ, నవీన్, సాజిద్, భాస్కర్ లతో పాటు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( అల్వాల్ సర్కిల్ ) నవంబర్ 22 ( నమస్తే ఉదయం ):- కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు ఎండ పెట్టాలని ఏ ఐ టి యు సి మున్సిపల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రవిచంద్రన్ అన్నారు. శనివారం ఆల్వాల్ మున్సిపల్ కార్యాలయం ముందు ఏఐటీయూసీ మున్సిపల్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఏఐటీయూసీ మున్సిపల్ సంఘం రాష్ట్ర పిలుపు మేరకు అల్వాల్ సర్కిల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించినట్లు చెప్పారు. ఏఐటియుసి మున్సిపల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రవిచంద్రన్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని ,గతంలో పూర్వీకులు పోరాడి సాధించుకున్నటువంటి 44 కార్మిక చట్టాలను 4 కోడ్ లుగా విభజించి కార్మికులకు అన్యాయం చేయడానికి కేంద్ర ప్రభుత్వం పూనుకుంటుందని ఆరోపించారు. కార్మిక వ్యతిరేక చట్టాలను వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలను తక్షణమే నిలబెట్టుకోవాలన్నారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను తక్షణమే పర్మినెంట్ చేయాలని అన్నారు. ఉద్యోగ భద్రతను కల్పిస్తూ కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్నటువంటి 108 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు , జిహెచ్ఎంసి అన్నిటిలో ఈనెల 26 వ తేదీన రాష్ట్ర సిడిఎంఏ దగ్గర ధర్నా చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏఐటీయుసి ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ , జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ మహేందర్, హరినాథ్, శేఖర్, శ్రీనివాస్, వెంకటేష్, తిరుపతి, విష్ణు వర్ధన్ రెడ్డి, నరసింహా లతో పాటు పారిశుద్ధ్య కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




ఆల్వాల్ మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న ఏఐటియుసి నాయకులు

# అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వం గృహవసతి కల్పిస్తుంది: కలెక్టర్ సంతోష్



గద్వాల మండలం గోనపాడు గ్రామంలో మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న కలెక్టర్ సంతోష్, ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి



ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

## మహిళలు ఆర్థిక, సామాజిక అభివృద్ధి కోసం సంక్షేమ పథకాలు: ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

## పభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి: అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 22(నమస్తే ఉదయం) రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థికంగా ఎదిగేందుకు, సామాజిక శ్రేయస్సు కోసం వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, మహిళా సంఘాల సభ్యులకు అందజేస్తున్న వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకోవాలని గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. శనివారం గద్వాల మండలం గోనుపాడు గ్రామంలో, ధరూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద శనివారం పండుగ వాతావరణం లో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ తో కలిసి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ...ఒకప్పుడు మహిళలు బ్యాంకులకు వెళ్లాలన్న ఇబ్బంది పడే వారిని, గత 15, 20 సంవత్సరాలుగా మహిళా సంఘాలు పెద్ద ఎత్తున ఏర్పాటై ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు మంజూరు చేస్తుండడంతో ఆడపడుచులు ఆర్థికంగా ఎదిగేందుకు అవకాశం ఏర్పడిందన్నారు. ఈ రుణాలతో పిండి గిర్నీల ఏర్పాటు, ఆహార ఉత్పత్తుల తయారీ, ట్రాక్టర్స్, వరి కోత యంత్రాలు కొనుగోలు చేసి అద్దెకివ్వడం, ఇతర వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థిక స్వావలంబన సాధిస్తున్నారన్నారు. గోనుపాడు గ్రామంలో సోలార్ పవర్ ప్లాంట్ యూనిట్ ఏర్పాటు కానుందని, మహిళా సంఘాల సభ్యులు దీని నిర్వహణతో నెలకు సుమారు రూ.3 లక్షల ఆదాయాన్ని అర్జించవచ్చు అన్నారు. మహిళా సంఘాల ద్వారా బస్సులు నడిపేందుకు వీలుగా, వీటిని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున సబ్సిడీ రుణాలు మంజూరు చేస్తుందని, ఫలితంగా మహిళలు బస్సుల యజమానులుగా మారుతున్నారని, పెట్రోల్ బంకుల నిర్వహణ తో కూడా లాభాలు ఆర్జించవచ్చని పేర్కొన్నారు. మహిళలు వివిధ వృత్తులు, వ్యాపారాలకు సంబంధించి ప్రావీణ్యం పొందేలా గద్వాలలో త్వరలోనే మహిళ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, వారికి ఉచిత బస్సు ప్రయాణ అమలులో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకెళుతున్నట్లు చెప్పారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మహిళా సంఘాల సభ్యులందరూ వివిధ సమావేశాలు నిర్వహించుకున్న సందర్భాల్లో ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న చీరలను ధరించాలని సూచించారు. మహిళా సంఘాల సభ్యులకే కాక తెల్ల రేషన్ కార్డు కలిగి, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడపడుచుకు కూడా ఈ చీరలను అందజేయడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ మాట్లాడుతూ... మహిళా సంఘాల ద్వారా తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తుండడంతో ఆయా గ్రూపులకు బ్యాంకుల ద్వారా రూ. 20 లక్షల వరకు కూడ వడ్డీ లేని రుణాలు అందిస్తుండడం గర్వకారణం అన్నారు. ఈ రుణాలతో ఆయా సంఘాల సభ్యులు వివిధ వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థికంగా ఎదగడం సంతోషకరమన్నారు. జిల్లాలో గట్టు, మల్దకల్, అలంపూర్ మండలాల్లోనీ సంఘాలకు బస్సులు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం రూ.30 లక్షల చొప్పున సబ్సిడీ మంజూరు చేసిందని, ఆయా సంఘాలు కేవలం రూ. 6 లక్షలు చెల్లిస్తే బస్సులు కొనుగోలు చేయించి ఆర్టీసీ ద్వారా నడిపిస్తే, వాటి అద్దెల రూపంలోనూ సంపాదించే అవకాశం ఏర్పడిందన్నారు. మునుముందు జిల్లాలోని మిగతా మండలాల్లోని సంఘాలకు కూడా బస్సులు కొనుగోలు చేసేందుకు అవకాశం కల్పించి, మహిళలను బస్సులకు యజమానులను చేయడం జరుగుతుందన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ బాధ్యతలు మహిళా సంఘాలకు అప్పగించడంతో అక్కడ కూడా వారు సంపాదించుకునే అవకాశం కలిగిందన్నారు. 200 యూనిట్ల లోపు విద్యుత్తు వినియోగించే కుటుంబాలకు ఉచితంగా విద్యుత్ సౌకర్యం కల్పించడం, గ్యాస్ సబ్సిడీ చెల్లిస్తుండడం, ఉచిత బస్సు సౌకర్యం వంటి అనేక సంక్షేమ పథకాలతో ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడంతో జిల్లాలో వీటి నిర్మాణం వేగవంతం చేసినట్లు చెప్పారు. ర్యాలంపాడు వంటి ముంపు గ్రామాల్లో అత్యధిక ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఒక్క గుడిసెలేని గ్రామాలే లక్ష్యంగా ప్రభుత్వం పేదలందరికీ పక్కా గృహాలు నిర్మిస్తోందన్నారు. కొద్ది రోజుల కిందట గోనుపాడు గ్రామంలో మృతి చెందిన ఒక మహిళా సంఘ సభ్యురాలి అంత్యక్రియల నిమిత్తం గ్రామంలోని అన్ని సంఘాల సభ్యులు కలిసి రూ. 36 వేలు జమ చేసి వారి కుటుంబానికి అందజేయడం అభినందనీయమన్నారు. మహిళా సంఘాలతో ప్రతి ఒక్కరిలో సత్సంబంధాలు ఏర్పడడమే కాక, కలిసికట్టుగా ఉండేందుకు ఈ సంఘటన ఉదాహరణగా చెప్పవచ్చు అన్నారు. ప్రభుత్వం మరణించిన మహిళ సంఘాల సభ్యుల కుటుంబాలకు ఆర్థిక సహకారం అందించేందుకు రూ. లక్ష బీమా సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. జిల్లాలో 80,000 మందికి పైగా మహిళా సంఘాల సభ్యులు ఉన్నారని, వీరితోపాటు తెల్ల రేషన్ కార్డు కలిగిన 18 ఏళ్లు నిండిన ఆడపడుచులు అందరికీ ఇందిరమ్మ చీరలను ఇవ్వడం జరుగుతుందన్నారు. మహిళా సంఘాల్లో లేని ఇతర ఆడబిడ్డలను కూడా సంఘాల్లో చేరేలా ప్రోత్సహించాలని, ఫలితంగా కుటుంబ నిర్వహణలో మహిళలు కీలక శక్తిగా ఎదిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. మహిళలను ప్రోత్సహిస్తే ఏ రంగంలోనైనా రాణిస్తారని, ఫలితంగా వారి కుటుంబ అభివృద్ధితోపాటు దేశ ప్రగతిలో ముఖ్య భూమిక వహిస్తారనడంలో అతిశయోక్తి లేదన్నారు. ధరూరు మండల కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న గ్రామ మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులు పూర్తయ్యేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే జిల్లాలో గ్రామ మహిళా సమాఖ్య భవనాలు లేని మిగతా గ్రామాల్లో కూడా భవనాలు నిర్మించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యే తో కలిసి కలెక్టర్ పలువురు మహిళలకు ఇందిరమ్మ చీరలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, గద్వాల మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతు, ఎంపీడీవోలు శైలజ, కృష్ణమోహన్, తహసిల్దార్ నరేందర్, డిపిఎం అరుణ, ఆయా మండలాల మహిళ సమాఖ్య అధ్యక్షురాలు రాజేశ్వరి, సంగీత, ఇతర సభ్యులు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నేతలు, మహిళ సంఘాల సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## మాజీ సర్పంచ్ అంత్యక్రియలో ఉద్రిక్తత

### మృతికి కారణమైన వారిని శిక్షించాలంటూ ఆందోళనలు

### రైస్ మిల్ పై దాడికి యత్నించిన మృతుని బంధువులు

### దాడిని అడుకున్న పోలీసులు

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 22(నమస్తే ఉదయం) ధరూర్ మండలం జాంపల్లి గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో నందిన్నె మాజీ సర్పంచ్ చిన్న భీమ రాయుడు మృతిపై అనుమానాలు వ్యక్తం చేస్తూ శనివారం కేటిదొడ్డి మండలం నందిన్నె గ్రామంలో మృతుని కుటుంబ సభ్యులు, బందువులు. పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. శనివారం సాయంత్రం మృతదేహం నందిన్నె గ్రామానికి చేరుకోగ మృతుని కుటుంబసభ్యులు, గ్రామస్థులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. దీంతో జాతీయ రహదారిపై.. వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ క్రమంలో కోపాద్రిక్తులైన గ్రామస్తులు రైస్‌మిల్లుపైదాడికి యత్నించారు. ముందస్తుగానే సమాచారం అందుకున్న గద్వాల పోలీసులు భారీ బందోబస్తు పెట్టగా..రైస్ మిల్లు దాడిని అడ్డుకోవడానికి యత్నించారు. పోలీసులు ఆందోళన కారులను చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తీసుకవచ్చారు

## జనగామ జిల్లా నూతన డీసీసీ అధ్యక్షురాలిగా లకావత్ ధన్వంతి



జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 22(నమస్తే ఉదయం): జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ (డీసీసీ) అధ్యక్షురాలుగా, లకావత్ ధన్వంతి నియమితులయ్యారు. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తెలంగాణ లోని 30 జిల్లాలకు నూతన అధ్యక్షులను నియమిస్తూ శనివారం ఉత్తర్వులు జారిచేశారు. దాంట్లో భాగంగా జనగామ జిల్లాకు ఉమ్మడి వరంగల్ జిల్లా పరిషత్ చైర్మన్ గా పనిచేసిన అనుభవం, ఎస్టీ (లంబాడా) సామాజిక వర్గం, ఆమె భర్త ప్రముఖ డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ తదితర విషయాలు పరిగణలోకి తీసుకొని లకావత్ ధన్వంతి అవకాశం వచ్చినట్లు ఎస్సి, ఎస్టీ సామజిక వర్గం సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



ఇందిరమ్మ చీరలను పంపిణి చేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్

## జనగామలో అట్టహాసంగా ఇందిరమ్మ చీరల పంపిణీ

జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 22(నమస్తే ఉదయం): పట్టణంలోని ఓం సాయి ఫంక్షన్ హాల్‌లో శనివారం నిర్వహించిన ఇందిరమ్మ చీరల పంపిణీ అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీ పింకేష్ కుమార్, ఐ.ఏ.ఎస్. అదనపు కలెక్టర్ (రెవిన్యూ) పాల్గొన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు నాణ్యమైన చేనేత చీరలను పంపిణీ చేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి ప్రాముఖ్యతనిస్తూ, గ్రామీణ చేనేత కార్మికులకు ఉపాధి అవకాశాలను కల్పించడమే లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం సంప్రదాయ హస్తకళల అభివృద్ధికి కీలకంగా తోడ్పడుతుందని తెలిపారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన అర్హత ప్రమాణాలు, మార్గదర్శకాల ప్రకారం పూర్తిగా పారదర్శకంగా చీరల పంపిణీ చేపట్టినట్లు వెల్లడించారు.మహిళల సాధికారత మరియు జీవన ప్రమాణాల మెరుగుదలకు ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ కార్యక్రమాలను మరింత స్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి నిరంతర చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ పీడీ వసంత, జనగామ ఆర్డిఓ గోపీరామ్, జెడ్ఎస్ ఓబీ సభ్యులు, ఎంపీడీఓ లు, మున్సిపల్ అధికారులు, లైన్ డిపార్ట్మెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.లబ్ధిదారులు ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశానికి సంతోషం వ్యక్తం చేస్తూ, ప్రజల సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగాలని కోరుకున్నారు.

## ప్రజల శుద్ధ నీటిని అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళ్తుంది: ఎమ్మెల్యే జిఎంఆర్



మంచినీటి ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

కొత్తకోట, నవంబర్ 22(నమస్తే ఉదయం) గ్రామీణ ప్రజలకు శుద్ధి నీటిని అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జిఎంఆర్ అన్నారు. శనివారం మదనపురం మండలంలో వివిధ అభివృద్ధి కార్యక్రమంలో ఎమ్మెల్యే జిఎంఆర్ పాల్గొన్నారు. మదనపురం మండల కేంద్రంలో 42 లక్షల నిధులతో 40 కిలో లీటర్ల ఓవరహెడ్ ట్యాంక్ నిర్మాణానికి నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని, అనంతరం అంగన్ వాడీ భవన నిర్మాణానికి నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. మదనపురం మండలం అజ్జకొల్లు గ్రామంలో అగ్రి ఔట్ లేట్స్, వే బ్రిడ్జ ప్రారంభోత్సవంలో డిసిసిబి చైర్మన్ శ్రీ. విష్ణువర్ధన్ రెడ్డి , స్థానిక పిఎసిఎస్ చైర్మన్, డైరెక్టర్లతో కలిసి దేవరకద్ర ఎమ్మెల్యేజిఎంఆర్ పాల్గొన్నారు.



నియామక పత్రాన్ని ఇస్తున్న జేరిపోతుల ఉపేందర్

## రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం

### అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకుపోవాలి

### సిఎచ్ అవిలయ్య తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు

### మోత్కూర్ మండలం నూతన ఆడహాక్ కమిటీ ఎన్నిక

జనగామ జిల్లా ప్రతినిధి,(మోత్కూర్) నవంబర్ 22( నమస్తే ఉదయం): రాజ్యాంగాన్ని పరిరక్షించుకుని, అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకుపోవడమే నేటి మన కర్తవ్యం మని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిఎచ్ అవిలయ్య అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండల కేంద్రంలో శనివారం అంబేద్కర్ యువజన సంఘం మండల కమిటీ సమావేశం జిల్లా ఇంచార్జ్ ఎర్రవెల్లి నర్సయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిఎచ్ అవిలయ్య, యాదాద్రి జోన్ కో ఆర్డినేటర్ జేరిపోతుల ఉపేందర్, రాష్ట్ర కార్యదర్శి పాలమాకుల జితేందర్, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం. హరిప్రసాద్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోత్కూర్ మండల ఆడహాక్ కమిటీ ఎన్నుకున్నారు, మండల కన్వీనర్ గా మెంటా నగేష్, కో కన్వీనర్ లు గా కుర్మటీ సైదులు, రాంపక నాగయ్య, ఎర్రవెల్లి మహేష్ లు, ముఖ్య సలహాదారులుగా, మెంటా యాదగిరి, పల్లె బిక్షం లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కూరెళ్ల శ్రీరాముల, యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సి, ఎస్టీ మోనేటరింగ్ విజిలెన్స్ కమిటీ మెంబెర్ తిరుమలేష్, గడ్డం లక్ష్మయ్య, వై. మహేష్, మందుల అవిలయ్య, కె. రాములు, బాల్నేముల రాములు, మెంటా రాజు, జి. వినోద్, ఎం.యాదగిరి, దాసరి యాదగిరి, జి. మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.



ఇందిరా మహిళా శక్తి భవనాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

## మహిళలు స్వీయ ఉపాధి, నైపుణ్యాభివృద్ధికి ఉపయోగపడే విధంగా భవనం రూపకల్పన చేయాలి

### అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్

జనగామ జిల్లా ప్రతినిధి, (పాలకుర్తి) నవంబర్ 22(నమస్తే ఉదయం): పాలకుర్తి మండలంలో నిర్మాణంలో ఉన్న ఇందిరా మహిళా శక్తి ఫంక్షన్ హాల్ పనులను జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక స్థానిక సంస్థలు సంస్థలు) పింకేష్ కుమార్, ఐఏఎస్. శనివారం పరిశీలించారు.నిర్మాణ ప్రగతి, నాణ్యత, ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చే సౌకర్యాలపై సమీక్ష నిర్వహిస్తూ, పనులను నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మహిళలు స్వీయ ఉపాధి, నైపుణ్యాభివృద్ధికి ఉపయోగపడే విధంగా ఈ భవనం రూపకల్పన చేయాలని సూచించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో డిఆర్డిఓ పీడీ వసంత, ఘనపూర్ స్టేషన్ ఆర్డిఓ వెంకన్న, పాలకుర్తి ఎంపీడీఓ వేదవతి మున్సిపల్, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు, లైన్ డిపార్ట్మెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ విజ్ఞాన ప్రదర్శన విద్యార్థులకు ఎంతో దోహదం






ఆర్చిడ్ కాన్సెప్ట్ స్కూల్లో జరిగిన సైన్స్ విజ్ఞాన ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( జవహర్ నగర్ కార్పొరేషన్ ) నవంబర్ 22 ( నమస్తే ఉదయం ):- సైన్స్ విజ్ఞాన ప్రదర్శన విద్యార్థులకు ఎంతగానో ఉపయోగ పడుతుందని ఆర్చిడ్ స్కూల్ కరస్పాండెంట్ మధు, ప్రిన్సిపాల్ కవితలు అన్నారు. శనివారం ఆర్చిడ్ కాన్సెప్ట్ స్కూల్లో సైన్స్ విజ్ఞాన ప్రదర్శన నిర్వహించారు. ఇందులో పాఠశాల విద్యార్థులు పాల్గొని వారు సైన్స్ పరికరాలను తయారుచేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైన్స్ విజ్ఞాన ప్రదర్శన విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని వారన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఈ సైన్స్ విజ్ఞాన ప్రదర్శన విద్యార్థులకు దోహదపడుతుందని వారు చెప్పారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాజీ నగర్ లో ఆర్చిడ్ కాన్సెప్ట్ స్కూల్లో విద్య, విజ్ఞాన (సైన్స్ పెయిర్) ప్రదర్శన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సైన్స్ ఫెయిర్లో భాగంగా పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులు రోజువారీ జీవితంలో సైన్స్ ప్రాముఖ్యత, దాని ఉపయోగాలు పట్ల ప్రజలలో అవగాహన కల్పించేందుకు, పలు రకాల ప్రాజెక్ట్‌లను సొంతంగా తయారు చేసి, ప్రదర్శనలో వాటి పనితీరును తోటి విద్యార్థులు, తల్లిదండ్రులకు వివరించారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రదర్శనలను తల్లి తండ్రులు, ఉపాధ్యాయులు, పలువురు తిలకించి వారిని అభినందించారు. విద్యార్థులు తయారు చేసిన ప్రదర్శనలు ఆది మానవుల పరిణామం, రామాయణం, మహా భారతం, లో ఉన్న అంశాలపై నీతి బోధన పలువురిని ఆకట్టుకున్నాయి. సూర్యరశ్మి ద్వారా విద్యుత్తు ఉత్పత్తి, నీటి చక్రం ద్వారా ఉచిత శక్తి వినియోగం, సోలార్ స్మార్ట్ సిటీ, రెయిన్ సెన్సార్, వేస్ట్ వాటర్ ట్రీట్మెంట్, వేస్ట్ మేనేజ్మెంట్, సోలార్ సిస్టమ్, స్క్రాచ్ సాఫ్ట్వేర్, పైథాన్, సోలార్ పవర్ ఇరిగేషన్ సిస్టమ్, వేదిక్ మ్యాథ్స్, ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భావితర శాస్త్రవేత్తలుగా నమూనాలను తయారు చేసి పలువురిని ఆలోచింపజేశారు. సైన్స్, గణితం, ఆంగ్లము, తెలుగు, హిందీ తదితర సబ్జెక్టులకు సంబంధించి సుమారు 100 ప్రదర్శనలు ఏర్పాటు చేశారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# 29 కార్మిక చట్టాల్ని రద్దు చేసిన మోడీ సర్కార్

### కార్పొరేట్లకు ఊడిగం చేసేలా 4 లేబర్ కోడ్స్ నోటిఫికేషన్ నీ వెంటనే సంహరించుకోవాలి... సీఐటీయూ




కూకట్ పల్లి, నవంబర్ 22 (నమస్తే ఉదయం) బాలానగర్ పారిశ్రామిక ప్రాంతం లోని బాలానగర్ చౌరస్తా లో 4 లేబర్ కోడ్ లను ఉపసంహరించుకోవాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ 4కోడ్ ల పత్రాలను దగ్నం చేసారు. ఈ సందర్భంగా ఐలాపురం రాజశేఖర్ మాట్లాడుతు దేశ కార్మిక వర్గం సుదీర్ఘకాలం అనేక త్యాగాలు, ఆందోళనలు, పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలు కాలగర్భంలో కలిసి పోయాయి. ఐదేండ్లుగా ఈ చట్టాలను నిర్వీర్యం చేయాలని చూస్తున్న మోడీ ప్రభుత్వం అప్పటి నుంచి కార్మికుల ఆగ్రహజ్వాలలకు భయపడుతూ వెనకడుగు వేస్తూ వచ్చింది. బీహార్‌లో ఎన్డీఏ కూటమికి అత్యధిక మెజారిటీ రావడంతో కేంద్రంలో కార్పొరేట్ అనుకూల విధానాల అమలు వేగవంతమైంది. దానిలో భాగంగానే 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను అమల్లోకి తెస్తూ శుక్రవారం కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. తక్షణం ఈ కోడ్‌లు అమల్లోకి వస్తాయని ప్రకటించింది. వేతనాల కోడ్ (2019), పారిశ్రామిక సంబంధాల కోడ్ (2020), సామాజిక భద్రతా కోడ్ (2020), వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితుల కోడ్ (2020)లు ఇక అమల్లోకి వచ్చాయని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. న్యూఢిల్లీలో "2020లో పార్లమెంట్ ఆమోదించిన కార్మిక చట్టాలకు చెందిన నాలుగు లేబర్ కోడ్లను అమలులోకి తీసుకొచ్చాం. స్వాతంత్ర్యానంతరం చేపట్టిన సమగ్ర కార్మిక, ప్రగతిశీల కార్మిక సంస్కరణల్లో ఇది ఒకటి. ఈ కోడ్‌లు మన కార్మికులకు మరింత సాధికారత కల్పిస్తూ, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను సులభతరం చేస్తూ, ప్రగతి బాటన నడుస్తాయి"అంటూ ప్రధాని నరేంద్ర మోడీ సామాజిక మాధ్యమ వేదిక ఎక్స్‌లో పోస్ట్ చేశారు. కేంద్రమంత్రి మన్‌సుఖ్ మాండవియా కూడా ఈ కోడ్‌లను సమర్థిస్తూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. ఈ కోడ్‌ల లక్ష్యం 2047 నాటికి భారత దేశాన్ని సంపన్న దేశంగా ఆవిర్భవింప చేయడమేనని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కార్మికులకు అనేక ప్రయోజనాలు లభిస్తాయనీ రాసుకొచ్చారు. ఈ నిర్ణయాన్ని జాతీయ కార్మిక సంఘాలు, కార్మికరంగ నిపుణులు, ప్రతిపక్ష పార్టీలు, పౌరసమాజం, ప్రజాసంఘాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ఈ కోడ్‌లు అమల్లోకి వస్తే కార్మికులు సమ్మె హక్కుతోపాటు అనేక ప్రయోజనాలను కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న మల్లేష్, శ్రీనివాస్, వినోద్, లక్ష్మి, వనిత, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



ప్రశాంత్ కాలనిలో సీ సీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ పి అర్చన జయప్రకాష్

## శివరాంపల్లి ప్రశాంత్ కాలనీలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

బుద్వేల్, నవంబరు 22 (నమస్తే ఉదయం) : రాజేంద్రనగర్ డివిజన్ శివరాంపల్లి ప్రశాంత్ కాలనీలో రూ. 15లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ పి.అర్చన జయ ప్రకాశ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాజేంద్రనగర్ డివిజన్ లో కాలనీలు, బస్తీల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నానన్నారు. ఇప్పటి వరకు కోట్లాది రూ పాయలతో అభివృద్ధి పనులు చేయించడం జరిగిందన్నారు. కొన్ని పనులు టెండర్ ప్రక్రియలో ఉన్నాయన్నారు. అధికారులు అభివృద్ధి పనులు నాణ్యతగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఈ వేణుగోపాల్, ఐక్యత వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పి. వెంకటేశ్, పి. ప్రకాశ్ రెడ్డి, సుధాకర్ యాదవ్. కె. రాజ్ కుమార్, రమేశ్, రెగ్యా నాయక్, మహేశ్, సుబ్రమణ్యం, రాజు తదితరులు పాల్గొన్నారు.



పింక్ డే లో పాల్గొన్న చిన్నారులు,ఉపాధ్యాయులు

## రాజేంద్రనగర్ ఆదర్శ విద్యాలయ హైస్కూల్‌లో పింక్ డే వేడుకలు

బుద్వేల్, నవంబరు 22 (నమస్తే ఉదయం) : రాజేంద్రనగర్ ఆదర్శ విద్యాలయ హై స్కూల్ లో శనివారం పింక్ డే వేడుకలు జరిగాయి. విద్యార్థులు అందరు పింక్ కలర్ డ్రెస్సులు వేసుకుని అనందంగా గడిపారు. పాఠశాల కరస్పాండెంట్ జి.శరవన్ కుమార్, కళ్యాణి ల నేతృత్వంలో ప్రిన్సి పాల్ గిరిజాదేవి, వైస్ ప్రిన్సిపాల్ అఫ్షర్ షాహీన్, ఉ పాధ్యాయినీలు హేమలత, శ్రీదేవి, అస్మా, పద్మ, ప్రియాంక, నాజియ ల అధ్వర్యంలో పింక్ డే వేడుకలు జరిగాయి. చిన్నారులందరు పింక్ కలర్ డ్రెస్సులతో అలరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న పుస్తకాల నర్సింగ్ రావు

## సీపీఐ శయ జయంతి వేడుకలను జయప్రదం చేయాలి : పుస్తకాల నర్సింగ్ రావు

బుద్వేల్, నవంబరు 22 (నమస్తే ఉదయం) : డిసెంబరు 26న ఖమ్మం లో జరుగనున్న సీపీఐ శత జయంతి ఉత్సవాలను విజయవంతం చేయడానికి పార్టీ కార్యకర్తలు, నాయకులు ఇప్పటి నుంచే కృషి చేయాలని ఆ పార్టీ రంగారెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి పుస్తకాల నర్సింగ్ రావు అన్నారు. శనివారం బుద్వేల్ లోని సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో భారతీయ కేత్ మజ్జూర్ యూనియన్ (బీకేఎంయు) రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జె అంజయ్య అధ్యక్షతన జరిగిన కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రంగారెడ్డి జిల్లాలో బీకేఎంయు ను విస బిరించాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తామని చెప్పిన ఆరు గ్యారెంటీలు ఎక్కడ ఆమలు అవ్వడం లేదని వాటిపైన పార్టీ క్యాడర్ పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రూ. 10లక్షలు కేటాయించాలన్నారు. 100 సంవత్సరాల సీపీఐ వేడుకలకు 40దేశాల ప్రతినిధులు హాజరౌతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బుద్ధుల జంగయ్య, జి. వెంకటేశ్, స్వరూప, జిజంగయ్య, వీరేశ్, రాములు, వెంకటేశ్, సత్యం, పి రాజు తదితరులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేసి వ్యవస్థాపక దినోత్సవాలను ప్రారంభిస్తున్న డాక్టర్ ఈలంబర్తి

## పాలు, గుడ్లు, మాంసం ఉత్పత్తులను పెంచి ప్రజలకు చౌకగా ప్రోటీన్లు అందించే దిశగా పశువైద్య శాస్త్రవేత్తలు కృషి చేయాలి : డాక్టర్ కె ఇళంబర్తి

బుద్వేల్, నవంబరు 22 (నమస్తే ఉదయం) : రాజేంద్రనగర్ లో గల పీవీ నర్సింహ్మారావు తెలం గాణ పశువైద్య విశ్వవిద్యాలయం 11వ వ్యవస్థాపక దినోత్సవాలను శనివారం పర్శిటీ పరిపాలన భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వాకాటి శ్రీహరి రావాల్సి ఉండగా, ఆయన ముఖ్యమంత్రి తో పాటు ఉ న్నందున రాలేకపోయారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక, పాడి అభివృద్ధి, మత్స్య శాఖ కార్యదర్శి డాక్టర్ కె ఇళంబర్తి ముఖ్య అతిథిగా హాజరై పశువైద్య విశ్వవిద్యాలయం 11వ వ్యవస్థాకక దినోత్సవాలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అం తకు ముందు వర్శిటీ ఆవరణలో ఉన్న పీవీ నర్సింహ్మారావు విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, ప్రజారోగ్య పరంగా పశువైద్య విశ్వవిద్యాలయానికి ఎంతో ప్రాధన్యత ఉంటుందన్నారు. ప్రజలకు చౌకగా ప్రొటీన్లు అందిం చడానికి పాలు, గుడ్డు, మాంసం ఉత్పత్తులను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. పశు వైద్య చిశ్వవిద్యాలయంలో పాడి రైతులకు, పెంపుడు జంతువుల యజమానులకు అందిస్తున్న సేవలను ఆయన అభినందించారు. పశువైద్య, డైయిరీ, ఫిషరీస్ విభాగాలలోని ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు షెడ్యుల్డు కుల ఉప ప్రణాళిక నిదుల క్రింద మంజూరు చేసిన ఈ రీసోర్సెస్ ( పుస్తకాలు, జర్నల్స్) ను ఆయన ఆవిష్కరించారు. వీటిని ఎస్సీ ఎస్టీ, బీసీ విద్యార్థులు ఉపయోగిం చుకోవచ్చన్నారు. వెటర్నరీ క్లీనికల్ కాంప్లెక్స్ ను పరిశీలించి దాని ద్వారా అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ ఎం.జ్ఞాన ప్రకాశ్, శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ డి రాజిరెడ్డి, పశువైద్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ ఎ శరత్చంద్ర, డాక్టర్ డి మాధురి తదితరులు పాల్గొన్నారు.



## భక్తులకు అవసరమైన సదుపాయాలను కల్పిస్తాం

దేవాలయాల పవిత్రతను కాపాడుతూ

### టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్

కూకట్ పల్లి, నవంబర్ 22 (నమస్తే ఉదయం)దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు.ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర్ రాజా నరసింహ ఆదేశాల మేరకు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దేవాలయ దాత విశాల్ సుదామ్ ఆహ్వానం మేరకు బండి రమేశ్, డా. కోట నీలిమా ప్రకాశ్ నగర్, బెగంపేట లోని రామలింగేశ్వర స్వామి దేవాలయంను సందర్శించారు. దాదాపు 4200 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఈ దేవాలయం పునర్నిర్మాణం, అభివృద్ధి విషయాలపై సమావేశంలో చర్చలు జరిగాయి. దేవాలయ నిర్మాణాల సరైన అమరిక, కమ్యూనిటీ హాల్, షట్టర్లు నిర్మించడం ద్వారా దేవాలయాన్ని స్వయం సమృద్ధిగా మార్చే మార్గాలపై అభిప్రాయాలు పంచుకున్నారు. అనంతరం టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేశ్ మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధి సక్రమంగా, పారదర్శకంగా జరిగేలా కృషి చేస్తామని అన్నారు. సరైన ప్రణాళికతో దేవాలయం స్వయం సమృద్ధి సాధించి భక్తులకు మెరుగైన సేవలు అందిస్తుందని, దేవాలయ పవిత్రత కాపాడుతూ అవసరమైన సదుపాయాలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. డా. కోట నీలిమా మాట్లాడుతూ పునర్నిర్మాణ పనులు సాంస్కృతిక, ఆధ్యాత్మిక విలువలను కాపాడుతూ నిర్వహిస్తామని, భక్తుల దీర్ఘకాలిక అభిలాష అయిన మెరుగైన సదుపాయాల కోసం మద్దతు ఇస్తామని అన్నారు. స్వయం సమృద్ధి నమూనా దేవాలయ భవిష్యత్తును బలపరుస్తుంది, భక్తులకు మరింత సేవ చేయడానికి సహాయపడుతుందని అన్నారు. ఈ సమావేశానికి చంద్రమోహన్, రమేష్, రామాదేవి, నర్సింగ్ రావు, వెంకట్ రావు, పర్వేజ్, అరుణ్, లక్ష్మి, సునీత, దేవాలయానికి చెందిన అనేక మంది భక్తులు హాజరయ్యారు.




## అసాంఘిక కార్యక్రమాలు చేపడితే కఠిన చర్యలు తప్పవు

### నేరాల నియంత్రణకు కాలని సంక్షేమ సంఘాల సహకరించాలి:జగద్గిరిగుట్ట సీఐ వెంకటేశం

కూకట్ పల్లి, నవంబర్ 22 (నమస్తే ఉదయం) సంక్షేమ సంఘాల సభ్యుల సహకారంతో నేరాలను నియంత్రించి నిందితులను శిక్షించగలమని జగద్గిరిగుట్ట సీఐ వెంకటేశం తెలిపారు . కూకట్ పల్లి డివిజన్ లోని పాపిరెడ్డి నగర్ లో గల శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ శివాలయం ఆవరణలోని కమిటీ హాల్లో పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఊట్ల చంద్రా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి జగద్గిరిగుట్ట సిఐ వెంకటేశం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. బస్తీలో చేపట్టే అక్రమ పార్కింగ్ ల ద్వారా ఎవరికైనా అత్యవసర సమయాల్లో బయటకు వెళ్లాలంటే వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనడంతో పాటుగా ప్రమాదాలు చోటు చేసుకునే ఆస్కారం ఉందన్నారు. అంబులెన్స్ ఇతర వాహనాలు సరైన సమయంలో చేరుకోలేక అనారోగ్యంతో బాధపడుతున్న వారు మృతి చెందిన సంఘటనలు చోటుచేసుకునే అవకాశం ఉందన్నారు. అదే విధంగా గంజాయి సేవించే యువతతో నేరాలు జరిగే ఆస్కారం ఉందన్నారు. గంజాయి విక్రయాలు వాడకాలను పూర్తిగా నిషేధించాలంటూ అవగాహన కల్పించారు. బస్తీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా నేరాలను ఇట్టే నియంత్రించగలమన్నారు. బస్తీలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆటంకం కల్పిస్తూ ప్రజలను తికమక పెడుతూ అసత్య ఆరోపణలు చేసే వారిపై ఫిర్యాదు చేస్తే తప్పక చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐదు రూపాయలకే 20 లీటర్ల వాటర్ ప్లాంటును సీఐ ప్రారంభించారు. కార్యక్రమంలో బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి, కోశాధికారి నరసింహులు ముదిరాజ్, ఆలయ కమిటీ చైర్మన్ పి. ధర్మారావు, అధ్యక్షులు ఆడెపు ప్రభాకర్, కె.వి.రాజు, రాపోలు తిరుపతిరెడ్డి, వనం ఆంజనేయులు, ఎం శ్రీనివాస్, ముత్యం వెంకట్ రెడ్డి, తడకల రాజిరెడ్డి, రామిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, తాటి కిరణ్, హనుమంత రెడ్డి, ప్రకాష్, లక్ష్మమ్మ, మనక్క, సులోచన, శివ, యాదవ రెడ్డి, కనకయ్య, మహిళా నేతలు, బస్తీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఓ బాలుడు మృతి



బుద్వేల్ , నవంబరు 22 (నమస్తే ఉదయం) : మైలార్దేవుపల్లి డివిజన్ బాబుల్ రెడ్డి నగర్ లో ఓ బాలుడు గుండెపోటుతో మృతి చెందాడు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి... బీహార్ కు చెందిన సంతోష్ కుమార్, శివకుమారీ లు బ్రతుకుదెరువు కోసం నగరానికి వచ్చి బాబుల్ రెడ్డి నగర్ లో నివాసం ఉ ంటున్నారు. వారికి అభయ్ (14), ఆయూష్ (5) సంతానం. సంతోష్కుమార్ ప్యాసిం జర్ ఆటో నడుపుతు జీవనం సాగిస్తున్నాడు. శు క్రవారం సాయంత్రం సంతోష్ కుమార్ ఉడంగడ్డ లో ఉన్నప్పుడు భార్య శివకుమారి కి ఫోన్ చేసి ఇంట్లో ఉన్న రూ. 5వేలను పెద్ద కుమారుదు అభయ్ కు ఇచ్చి బృందావన్ కాలనీకి పంపించు. నేను అక్కడికి వస్తున్నాను. వచ్చాక ఆ డబ్బులను ఆన్లైన్ లో బీహార్ కు పంపిస్తాను అని చెప్పాడు. భార్య శివ కుమారి రూ. 5వేల ను కొడుకు అభయ్ కు ఇచ్చి పంపించాడు. అవి తీసుకున్న అభయ్ పరుగెత్తుకుంట బృందావన్ కాలనీకి చేరుకుని తండ్రి ఆటో లో ఎక్కాడు. ఆటో లో కూర్చున్నాక అభయ్ నురుగులు కక్కుడు ఆటో మధ్యలో పడిపోయాడు. గమనించిన తండ్రి సంతోషకుమార్ కుమారున్ని స్థానిక అనుపత్రికి తీసుకువెళగా వారు పెద్ద ఆసుపత్రికి తీసుకువెళమని సూచించారు. దీంతో ఆయన కుమారుణ్నీ ఉస్మానియా ఆసుపత్రికి తీసుకువెళ్లాడు. డాక్టర్లకు చూపించగా అప్పటికే అభయ్ చనిపోయాడని తెలిపారు. ఫిట్స్ వచ్చి నోట్లో నురుగులు కక్కుతున్న సమయంలో గుండెపోటు వచ్చి ఉ ంటుందని డాక్టర్లు చెప్పారని సంతోష్కుమార్ స్థానికులతో చెప్పాడు. స్థానిక పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న తన కుమారుడు అకస్మాత్తుగా తన కళ్లముందే మరణించడంతో ఆ తండ్రి బోరున విలపిస్తున్నాడు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733